RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 7
ఎడిటర్ : వై.కనకరాజు
2015 నవంబర్ 16-31
పేజీలు : 8

PUBLISHED FROM
VISAKHAPATNAM

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :

ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222





**ప్రభువా, నీవు మహాత్మ్యము గల వాడవు. ఆశ్చర్యకార్యములు చేయు వాడవు. ★**


ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం ప్రజలు దేవుడు ఆశ్చర్యకార్యములు చేయువాడని నమ్ముదురు. మానవులు చేయలేని, చేయజాలని ఆశ్చర్యకార్యములు దేవుడొక్కడే చేయగలరని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) సంపూర్ణముగా విశ్వసించుదురు. మనమైతే అటువంటి శక్తిగల ఆశ్చర్య కార్యములెన్నో ప్రభువైన యేసుక్రీస్తు చేసినట్లు బైబిలునందు వ్రాయించిన దేవునికి స్తోత్రములు చెల్లింప బద్ధులము. మానవాతీతముగా చేయబడిన, కనబడిన కార్యమేదైనా ఆశ్చర్యకరమే. యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో చేసినటువంటి ఆశ్చర్యకార్యాలు తెలియజేసేందుకు నాకైతే ఈ జన్మ సరిపోతుందా? అన్పిస్తుంటుంది! కాని దేవుని చిత్త ప్రకారం చూస్తే సరిపోతుందనే నమ్మాలి. అందుకు దేవునికి స్తోత్రం.

2

జ్యోతిష్యం మూఢనమ్మకం
- టివి 9



దేవుడు మనసును ప్రేరేపిస్తాడు... ఆలోచన కలిగిస్తాడు... అందుకు సిద్ధపరుస్తాడు.
- బ్రదర్ కె.రత్న కుమార్
చిలకలూరిపేట, గుంటూరు.



పుట్టేటప్పుడు ప్రతివారు జీరోగానే పుడతారు. జీవితం హీరో అయ్యే అవకాశమిస్తుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- షాయాజీ షిండే
(ఊసరవెల్లి సినిమాలో)

## మీకు తెలుసా!



*సముద్రంలో ఉండే జంతువులన్నింటిలోకెల్లా పెద్ద జంతువు తిమింగలం. దాని పొడవు సుమారు వందకు అడుగులు పైనే ఉంటుందట. బరువు దాదాపు 200 టన్నులు. అంటే ఎనిమిది విమానాల బరువుకు సమానమన్నమాట. దాని గుండె పరిమాణం కారంత ఉంటుందట. నోటి వెడల్పు 30 అడుగులు. దానికి రోజు ఆహారమెంతో తెలుసా! 4 వేల కిలోలు. వీటి గుండె చప్పుడు రెండు కిలోమీటర్ల దూరం విన్పిస్తుందట.అంతే కాకుండా తిమింగలాలు వెయ్యి మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోగలవు. ఇవి జీవించే సంవత్సరాలు సుమారు 40 ఏళ్లు.*

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**
**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

## మానసిక కుంగుబాటుకు మాటలతో చికిత్స

మానసిక కుంగుబాటుతో బాధపడుతున్న వారికి 'ప్రవర్తన సంబంధ చికిత్స' (కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపి-సిపిటీ) ద్వారా ఉపశమనం కలిగించవచ్చని ఒక అధ్యయనం వెల్లడిస్తోంది. ముఖ్యంగా ఔషధాలకు స్పందించని స్థాయిలో ఉన్నవారికి ఈ చికిత్స ఉపయోగకరంగా ఉంటుందని తెలుస్తోంది. అయితే, సీబీటీతోపాటు ఔషధాలను కూడా తీసుకోవాలని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత వైద్యశాస్త్ర పత్రిక లాన్‌సెట్‌లో ప్రచురితమయ్యాయి.

### 'క్రైస్తవనాడు' (ఎ.పి.) ప్రధాన కార్యాలయం అడ్రస్సు మారింది. పాఠకులు గమనించగలరు!

తండ్రియైన దేవుని ప్రేమ, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో 'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పటినుండి 10వ, సంవత్సరంలో ప్రవేశించిన ఇప్పటివరకు మనుష్యుల దయను కూడా పొందుతూనే ఉంది. ఇకపై కూడా అట్టి విధంగానే 'క్రైస్తవనాడు' మున్ముందుకు సాగేందుకు పాఠకులైన మీ ప్రార్థనా సహకారాలూ ఎంతో అవసరం. 'క్రైస్తవనాడు' ప్రారంభించబడిన క్రీ.శ. 2006వ, సంవత్సరం నుంచి ఇప్పటివరకు అద్దెకున్న 6 అడ్రస్సులనుంచి మీకు అందించబడింది. ఇప్పటినుంచి ఈ క్రింది ఇవ్వబడిన 7వ, అడ్రస్సునుంచి ఇకపై మీకందించబడుతుంది. ఇదికూడా అద్దెకున్నదే. పాఠకులు గమనించి ఎప్పటివలె సహకరించగలరని మరోసారి కోరుతున్నాం. అడ్రస్సు : 13-410/1/2, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.

'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి పర్మనెంట్ అడ్రస్సు కొరకు పాఠకులు తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ప్రభువు చిత్తమైతే మనందరి ప్రార్థనా సహకారాలను బట్టి 'క్రైస్తవనాడు' పేపరుకు పర్మనెంట్ అడ్రస్సు అతి త్వరలోనే లభిస్తుందని ఆశిస్తున్నాం. ఆశపడే ప్రాణాన్ని తృప్తిపరచే దేవున్నే మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. - ఎడిటర్

ప్రతి సంవత్సరము ఎంతోమంది వధూవరులను జత చేస్తున్న ఘనత

Good Time
MARRIAGE LINES


గుడ్ టైమ్
మ్యారేజ్ లైన్స్



మీ పిల్లలకు మంచి వివాహ సంబంధము కొరకు ఎదురుచూస్తున్నారా...! అయితే ఒక్క ఫోన్‌కాల్‌తో మీకు తగిన వివాహ సంబంధ సమాచారాన్ని వెంటనే తెలుసుకోండి.

మారుమనస్సుపొందిన వారికొరకు ప్రత్యేక క్రైస్తవ వివాహ వేదిక

వివరములకు
e-mail :gtmarriagelines@gmail.com
99 59 83 65 77
89 77 77 07 27
విజయవాడ - హైదరాబాద్ - వైజాగ్




(మొదటిపేజీ తరువాయి )

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు.★**

వ్రాయబడిన దేవుని మాట మన ప్రభువైన యేసుక్రీస్తు నందు సంపూర్ణముగా నెరవేరిందని మనకు తెలుసు. యేసుక్రీస్తు చేసిన అనేక ఆశ్చర్య కార్యములు నేటి దినాలలో ఘనంగా మనచే ప్రకటించబడు చున్నాయి. ఎందరో అలా చెప్పబడిన వాటిని నమ్మి ఆయనకు శిష్యులుగా మారుతున్నారు. మనమును అలాగుననే నమ్మి ఆయనకు శిష్యులమై ఆయనను వెంబడిస్తున్నాము. ఆయనను గూర్చి బైబిలు నందు వ్రాయబడిన అనేక వచనాలపై సద్విమర్శలు, కువిమర్శలు చేయువారు కలరు.ఎవరైనా సరే బైబిలును చదువకుండా విమర్శించలేరు. విమర్శ చేయువారును, యేసుని ప్రేమించువారును బైబిలు చదువుచున్నారు.

ప్రేమించువారు చదువుచున్నారంటే ఆయనను మరెక్కువగా తెలుసుకొని, తమ జీవితాలను ఆయనకై అంకితం చేయుట కొరకేనన్నది నిర్వివాదాంశం. యేసుని ప్రేమించువారు బైబిలు చదువుట, అనేకులకు ప్రకటించుట సాధారణ విషయం. విమర్శకులు బైబిలు చదివితేనే గాని విమర్శించలేరు. కాబట్టి విమర్శించుటకైనా బైబిలు చదవాలి. విమర్శించు మిష చేతనైనా బైబిలును చదివింపజేస్తున్న యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడే సుమా! ఆ విధంగానైనా క్రీస్తు ప్రకటింపబడుచున్నారు. అందుకు మనం సంతోషించాలి. విమర్శలకు తగు జవాబులు ఇచ్చేందుకు బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా మనం చదవాలి. అలా చదివి గ్రహించే అవకాశాన్ని ఇచ్చినందుకు మనం అట్టి వారిని ప్రేమించాలి. అట్టి విమర్శకుల కొరకు మనం ప్రార్థించాలి. సాత్వికముతో సమాధానాలు చెప్పి వారిని ఆలోచింపజేయాలి. వాక్యమనే విత్తనము వారి హృదయాలలో నాటువారిగా మన మాటలు, జవాబులు ఉండాలి. అలా మనచే నాటబడే ప్రతి విత్తనాన్ని ఫలింపజేయు సమర్థుడు దేవుడేయని మనం గ్రహించుట మరి శ్రేష్టమైన సంగతి. ఆ నాటువారిలో మీరు, నేను తప్పక ఉండాలి. అప్పుడే గురువుకు (క్రీస్తు) తగ్గ శిష్యులము అనిపించుకొంటాము. క్రీస్తును పోలి నడుచుకోవడమంటే ఇదే సుమా! శరీరధారులుగా మరే విషయంలోను క్రీస్తును పోలి నడువలేము. ఏదైనా ఒక విషయంలోనైనా తొట్రిల్లుతాము. మనం లోకంలో ఉన్నాము. ఇక్కడున్నదంతయు శరీరాశ, నేత్రాశ, జీవపుడంభమని బైబిలు చెబుతుంది.

అట్టి ఆశలు ఈలోకంలో అధికము కాబట్టి మనం దేవుని మహాకృప వలన లోకానికి అనుగ్రహించబడిన క్రీస్తునందు మన జీవితాలను భద్రము చేసుకొందాము.

**ఆయన మహిమ గల నామము నిత్యము స్తుతింపబడును గాక. సర్వభూమియు ఆయన మహిమతో నిండి యుండును గాక – ఆమెన్ ఆమెన్ ★**

పై వచనం క్రీస్తుకు పూర్వం సుమారు 800 సంవత్సరాల క్రిందటిది. ఆ వాక్యం తర్వాత కాలంలో జన్మించిన మన ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో సంపూర్ణముగా నెరవేరింది. ఈవిషయం బైబిలు చదివే మనందరికి తెలిసిన విషయమే. యేసుక్రీస్తు అను నామము నేడు ప్రపంచమంతటా స్తుతింపబడుతుంది. దేశ భేదాలు లేవు, భాషా భేదాలు లేవు, ప్రాంతీయ తత్వాలు లేవు. ప్రపంచంలో ఆయనను స్తుతించువారు (క్రైస్తవులు) అత్యధికశాతం కలరు. క్రీస్తును వివరముగా, సంపూర్ణముగా తెలుసుకొనుటకు బైబిలు ఒక్కటే ఆధారము.అది సంపూర్ణ గ్రంథము. దాన్ని చదివి గ్రహించేందుకు ప్రపంచంలో గల అన్ని దేశాలందున్న క్రైస్తవులు ఏకీభవిస్తారు. అందునుబట్టి సంతోషిస్తుంటారు.అలా తామెరిగిన క్రీస్తును గూర్చి వారికి తెలిసింది వీరికి, వీరికి తెలిసింది వారికి ప్రకటించుకొంటుంటారు. తద్వారా ఒకరికి ఒకరు క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ క్రీస్తునందు సకలాశీర్వాదాలు పొందుతుంటారు. అట్టి వారి జీవిత విధానాన్ని దగ్గరనుండి గమనించువారికి ఆ విషయం తేటతెల్లంగా కన్పడుతుంది. ఇది జగమెరిగిన నిజం. ఆ విధంగా అన్నిదేశాల క్రైస్తవులు క్రీస్తు కొరకు ఏకమై సువార్తలు ప్రకటించుచు లోకమంతా పయనిస్తున్నారు. ఆయన ప్రేమతత్వమును బట్టి క్రైస్తవులు లోకమును ప్రేమిస్తూ ఆయనను ప్రకటిస్తున్నారు. ఇది ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన ఒకేఒక ఆజ్ఞ! కాబట్టి ఆయన ఆజ్ఞను నెరవేరుస్తూ క్రైస్తవులందరూ సువార్త ప్రకటిస్తున్నారు. ఆయన నామాన్ని బట్టి తమ కొరకు, అక్కరతలు గల అనేకుల కొరకు తండ్రియైన దేవునిని వేడుకొంటున్నారు. ఆవిధంగా దేవుని జ్ఞానగ్రంథమని క్రైస్తవులు నమ్మే బైబిలునందు గల ప్రవచనాన్ని పరిపూర్ణం చేస్తున్నారు.

**అతనిని బట్టి మనుష్యులు తమ్మును తాము దీవించుకొందురు. ★**

ప్రభువు నామమును ఘనపరుచు క్రైస్తవులందరు ఆశీర్వదించబడుదురు. వారిని బట్టి అనేకులు ప్రభువుని తెలుసుకొంటూ తమ జీవితాలను ప్రభువు కొరకు సమర్పించు కుంటున్నారు. అలా జీవన విధానము మార్చుకొన్న క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా లోకంలో ఉన్నారు. మనమును వారి యందున్న వారమై క్రీస్తునందున్నాము. మన బ్రతుకుకాలం క్రీస్తును గూర్చి సాక్ష్యమిస్తుందని మనం గుర్తెరిగి భయభక్తులతో జీవించాలి. అనేకులకు క్రీస్తు ప్రేమను పంచి, ఆయన మార్గంలోకి నడిపించాలి. క్రైస్తవుల లక్ష్యం అదే కావాలి. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించని వారు క్రైస్తవులు కానేరరు. మన బతుకుకాలంలో ఎన్ని ఆత్మలను తన కొరకు సిద్ధపరచారని ప్రభువు ప్రశ్నిస్తే జవాబు మనదగ్గరుండాలి. ఎన్ని ఆస్తులు కూర్చావని ప్రభువు అడుగరు. ఎన్ని ఆత్మలు సంపాదించారని మాత్రమే అడుగుతారు జాగ్రత్త సుమా! అలా సంపాదించిన ఆత్మలను వాక్యంలో పెంచి లెక్క అప్పగించవలసిన వారే క్రైస్తవులు. మనకోసం దేవుడు వేసుకొన్న లెక్క, మన లెక్క సరిపోవాలి. ఏమాత్రం తక్కువగా లెక్క కనబడినా మనకు ఆయనిస్తానన్న పరలోకం దక్కదు. పరలోకం సంగతి తరువాత చూద్దాం. ముందు మన జీవితం హాయిగా ఉంటే చాలని ఈ లోకంలో అనుకొంటే అది క్రీస్తుకు వ్యతిరేకం. ఆయన సువార్త చేయుట వలన మనము ఈ లోకంలో ఆశీర్వాదాలు పొందుచున్నాము. అవి ఆయన సువార్త ప్రకటింపబడుటకు మనం ఇష్టంగా వాడాలి. ఇది క్రీస్తు మనయెడల చూపిన ఉచిత కృప మాత్రమే. మన బ్రతుకు కాలమంతా ఆ కృపను నిలబెట్టుకొనుచు, మన తరువాత తరము వారును నిలుబెట్టు కొనునట్లు వారిని కూడా క్రీస్తుకొరకు తీర్చిదిద్దాలి. అలాంటి క్రైస్తవ జీవితం గలవారి వలన ఆయన ప్రకటింపబడుటచే మాత్రమే ఆయన లోకానికి ఆశ్చర్యకరుడుగా కనబడతారన్నది నిర్వివాదాంశం. ఆయనను ఆశ్చర్యకరునిగా నిరూపించు అనేక సంఘటనలు బైబిలునందు కలవు. అవి మననోటి వెంట చెప్పబడి లోకులు నమ్మాలంటే ముందు మన జీవితం వారికి కొంతమట్టుకైనా ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఎప్పటికప్పుడు మన జీవితాలెలా ఉన్నాయో ఆలోచించుకొని తీర్చిదిద్దుకొను అవసరముంది. యేసుక్రీస్తును మనం ప్రకటింపకపోయినను ఆయన లోకానికి ఆశ్చర్యకరుడే. ఆయన శకపురుషుడు. ప్రపంచ చరిత్రను క్రీస్తుశకము, క్రీస్తుకు పూర్వమని వ్రాయబడునట్లు చేసుకున్న ఆశ్చర్యకరుడాయన. ఇది లోకుల కన్నులకు ఆశ్చర్యం కల్గిస్తుందనుటకు ఎట్టి సందేహం లేదు. ఆశ్చర్యకరరీతిన ప్రపంచాన్ని తన శకంలో నడిపిస్తున్న ఆ ఆశ్చర్యకరున్ని గూర్చి మన బ్రతుకు కాలంలో సంపూర్ణంగా ప్రకటించేట్లు మనముండాలి. ఆయన శకాన్ని అనుసరించుట తప్ప ఈ ప్రపంచానికి వేరొక దారి లేదు. లోక చరిత్రను ఇంతగా ప్రభావితం చేసిన , చేస్తున్న ఆయన్ను ఇప్పటికీ ఆశ్చర్యకరుడు కాదంటారా? ఇంత వివరణ చదివిన మీకన్పించుటలేదా? ఆలోచించండి. ఐతే బైబిల్లో ఈ వాక్యం చదవండి.

**ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే. జనములలో నీ ప్రభావమును నీవు ప్రత్యక్షపరచు కొనియున్నావు. ★**

నేటికి సుమారు 2750 సం॥ల క్రితం అనగా క్రీస్తుకు పూర్వము సుమారు 750 సంవత్సరాలప్పుడు పలుకబడిన పై దేవుని మాట నేటి దినాలలో మన జీవితాలలో ఎంత ఖచ్చితంగా నెరవేరిందో మనకు తెలుసు. క్రీస్తు శకము ద్వారా ఆయన తన ప్రభావమును లోకానికి చాటారు. ప్రత్యక్షంగా మన కన్నులకు కనబడుతుంది. అటువంటి అధికృతను పొందుటకు ఆయన ఎటువంటి యుద్ధాలు, వ్యాపారాలు, మోసాలు చేయలేదు. కేవలం తండ్రియైన దేవున్ని ప్రేమించారు. దేవుని చిత్తాన్ని లోకాన జరిగించారు. దేవుని ఉన్నతత్వాన్ని తన జీవన శైలిలో చూపించారు. ఈ సంగతి బైబిలు చదువువారికి తెలిసిన సంగతే.

**సూర్యుడు నిలుచునంతకాలము చంద్రుడు నిలుచునంతకాలము తరములన్నిటను జనులు నీయందు భయభక్తులు కలిగియుందురు. ★**

పరమ తండ్రియైన దేవాధిదేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును అనుసరించు వారిపై గల అపార ప్రేమను వ్యక్తపరచిన పై వాక్యాన్ని మీరు చదివి గ్రహించారని ఆశిస్తున్నా . ఆయన రాజ్యాన్ని గూర్చిన మరొక వచనం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం.....

**సముద్రము నుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును. ★**

ప్రభువైన యేసుక్రీస్తు రాజుగా స్థాపించబడిన రాజ్యములో క్రైస్తవులందరూ పాలివారే. అందరము ఆయన ప్రజలమై యున్నాము. ఆయనే మనందరికి రాజు. ఆయన రాజ్యము ప్రవచన సారము. ఆ రాజ్యములో నాటి నుండి నేటి వరకే గాక ఏనాటికైనా ఉన్న క్రైస్తవులందరూ ధన్యులే సుమా! ఆయన రాజ్యాన్ని గురించి దానియేలు గ్రంథమందు చెప్పబడిన ప్రవచనం

**పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి (క్రైస్తవులకు) గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల పర్యంతము నిలుచును. ★**

పై దేవుని వాగ్దానము మన ప్రభువైన యేసుక్రీస్తు నోట పలుకబడింది. ఆయన నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, పరలోక సంబంధమైనదని చెప్పినట్లు బైబిల్లో మనం చూడగలం. మరణాన్ని జయించి క్రీస్తు (అభిషిక్తుని)గా లేచినప్పుడు ఆయన రాజ్యం స్థాపించబడింది. అది అనేక సంవత్సరాలకు ముందే పలుకబడిన ప్రవచనం నెరవేర్పుకు సాదృశ్యం. ఆ పరలోక రాజ్య వారసులే క్రైస్తవులని నేడు మనమెరుగుతున్నాం. అనేకులు ఎరుగునట్లు సువార్త ప్రకటిస్తున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. ఆ రాజ్య వారసులుగా జీవిస్తూ మనపై రాజుగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడియున్న ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను ప్రజలందరికిని వివరింపబద్ధులము. ఆ విధంగా క్రైస్తవ జీవితము ప్రేమతో కూడినదైతే ఈ క్రింది వచనాన్ని మన బ్రతుకు కాలంలోనే నెరవేర్చువారమై దేవుని కృపను పొందుతాము. కృపకు పాత్రులగుటకు ప్రయత్నిద్దాం!

**ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు, ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయ దేవుడవు. “ నీవు సృజించిన అన్యజనులందరును” వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. ★**

పై వచనాన్ని మన బ్రతుకు కాలంలో నెరవేర్చాలని ఆశిద్దాము – ఆమెన్ (అట్లవును గాక)

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో ‘క్రైస్తవనాడు’ తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్**

‘క్రైస్తవనాడు’ పేపరు ‘సంచలనం’ ఆర్టికల్స్‌తోబాటు గత సంవత్సరాల నుంచి విశాఖ కేంద్రంగా వెలువడిన ‘క్రైస్తవనాడు’ పేపర్లలో గల ‘సంచలనాత్మక’ బైబిలు వివరణలున్న ఆర్టికల్స్‌ను కలుపుతూ ఓ ప్రత్యేక ‘క్రైస్తవనాడు’ విడుదలవబోతోంది! అతి తర్వలోనే అది విడుదలయ్యేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని మనవి. సంచలనాత్మక వివరణలన్నీ సత్యానుకూలంగానే ఉంటూ దుర్భోధకుల నోళ్లు మూయిస్తాయి.. తిరిగి ప్రశ్నించలేని విధంగా ఆ వివరణలు ఉంటాయి. అందుకు మునుపటి ‘క్రైస్తవనాడు’ల్లోని రచనలే సాక్ష్యాలు. దుర్బోధకులు ఎంతటివారైనా వారు దేవుని యెదుట అనగా వాక్యం యెదుట తమ్మును తాము తగ్గించుకొంటారన్న ఆశ కలిగిన పాఠకుల మాటలే మాకోబలం

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

## టి వి బోధకుల్లారా..!

**విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్థన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్థన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా?**


– బ్రదర్ వైకెయార్ (మరింత విశ్లేషణ వచ్చే పేపర్లలో)

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# ఆలోచన... ఆచరణలో!

ఆలోచన చేయనిదే ఆచరణ సాధ్యంకాదు. ఆచరణ అందరికి స్ఫూర్తి నివ్వాలంటే ఆలోచనలు అద్వితీయాలవాలి. అట్టివే ప్రపంచాన్ని వెలుగులతో నింపుతాయి. తద్వారా జీవితాల్లో వెలుగునిస్తాయి. దేవుడు మన నుంచి కోరేదీ అదే! బైబిలును ఆదివారం పుస్తకంలా భావించే వారెట్టి పరిస్థితుల్లోను తమ బ్రతుకుల్లో ఆ వెలుగును ఇతరులకు చూపలేరు. బైబిల్లోనున్న నిగూఢమైన సంగతులను వారెట్టి పరిస్థితుల్లోను గ్రహించలేరు. అందుక్కారణం.. బైబిల్‌ను ప్రతి దినం చదివి ధ్యానించాలన్న సంగతిని వారు విస్మరించుటయే. విశ్వాధినేతల్ని అనగా మనందరి తండ్రియైన దేవుని, ఆయన కుమారుడు మరియు మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి బైబిల్ సుళువుగా తెలుపుతుంది. అట్టి బైబిల్‌కు సృష్టిని గురించి తెలుపుటన్నది అత్యల్పమైన సంగతి. అంతేగాక అద్భుతసృష్టి నిర్మాణానికి కారకులము మనమేననీ తెలుపుతుంది. బైబిల్ చేతపట్టుకు తిరిగే వారే ఈ సంగతి తెలుసుకోకుంటే ఇక ఇతరులకేం తెలియజేయగలరు? ఆలోచించాలి! బైబిల్లో వ్రాయబడినవి అసామాన్య సంగతులు. సామాన్యంగా ఆలోచిస్తూ, దేవునికి ప్రార్థనంటూ ప్రొద్దున్న లేచినప్పట్నుంచి రాత్రి పడుకొనే వరకు 'అడుక్కునే' వారికవి అర్థంగావు. బైబిలును చదివి గ్రహించాలి. ధ్యానం చేస్తూండాలి. అట్టివారే వాటిని తమ బ్రతుకుల్లో ఆచరణలో చూపగలరు. దాని ద్వారా దినదినం తము వెలిగింపబడుతూ ఆ వెలుగును లోకానికి ప్రసరింపజేయగలరు. అందుకే 'మీరు లోకానికి వెలుగైయున్నారని' ప్రభువు మనల్ని గురించి అన్నారన్నది 'ఎరుగుట' హృదయానందకరం. ఆలోచనలెలా ఉన్నాయో బ్రతుకులూ అలానే ఉంటాయన్నది గుర్తుంచుకోవాలి. సత్యమును సుళువుగా తెలిపే గ్రంథమైన బైబిల్ ద్వారా దేవుని, ఆయన కుమారుని గురించి చదివి గ్రహించి ధ్యానిస్తూ ఆచరణలో చూపే భాగ్యాన్ని మనకిచ్చిన 'దేవునికి స్తోత్రము' చెబుతున్నా!



(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పు చేర్పులతో మరలా ఇవ్వడమైంది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



# గర్భస్థ శిశువు ఆనందిస్తుందా?

ప్రియులారా! శిశువు గర్భంలో ఉన్నప్పుడు గెంతులు వేస్తుందని బైబిలు చెప్పిన మాట సుమారు క్రీ॥పూ॥ నాటిది. గర్భంలో ఉన్న శిశువు ఊకొట్టడం, మాట్లాడడం చేయలేదు. బైబిలైతే శిశువు గెంతులు వేస్తుందని చెప్పింది. ఇది ఎంతవరకు



నిజమని నమ్మవచ్చు అనేది నేటి ఆధునికి విజ్ఞాన యుగంలో సుళువుగా పరీక్షించవచ్చును. బైబిలు సందున్నది దేవుని జ్ఞానమని, మానవులకు జ్ఞానం వివేచనలు పెరుగుతున్నకొలది బైబిలు కూడా అదే విధంగా అర్థమవుతుందని ఇప్పటి దినాలలో మనం పరీక్షిస్తే సుళువుగా తెలుస్తుంది. బైబిలునందు వ్రాయబడినవి అప్పటి దినాలలో మానవ మెదడులలో పుట్టిన ఊహలుకావని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది (పేతురు 1:20,21) అందును బట్టి వ్రాయబడియున్న లేఖనాలు ఎప్పటికప్పుడు మానవులకున్నంతజ్ఞానం వరకు అర్థం చేసుకోగలరని గ్రహించాలి. **పూర్వీకులు అర్థం చేసుకోజాలని అనేక సంగతులు అప్పటికే బైబిలునందు వ్రాయబడివున్నాయి. మానవజ్ఞానం పెరిగేకొలది అవి అర్థం అవుతూ వస్తున్నాయి.** అందువలన మనకు అర్థం కాలేని జ్ఞాన సంగతులు ఏదో ఒకవిధంగా ఊహిస్తూ బోధింపరాదు. అవి మన తరువాత తరం వారికి అర్థమగునేమో అని ఆలోచించాలి. ఇప్పటి దినాలలో మనకున్నంత శాటిలైట్ టెక్నాలజీ అప్పటి వారికి లేదు. రవాణా వ్యవస్థకూడా మనంతగా మన ముందుతరం వారికే తెలియదు. మరిమన పూర్వీకుల పరిస్థితి ఏమిటి?

### బైబిల్ × సైన్స్

వారికున్న పరిజ్ఞానంతో గర్భంలోనున్న బిడ్డను చూడలేరు. నేటి ఆధునిక సైన్సు గర్భంలో బిడ్డ కవళికలను చక్కగా లోకానికి చూపించు స్థాయికి ఎదిగింది. మనం చూస్తున్నాం, నమ్ముతున్నాంకూడా.



ప్రచురించబడిన చిత్రాలు చూస్తుంటే మనకు ఆశ్చర్యం కలిగి బైబిలునందున్న దేవుని వాక్యం ఎంతటి ఘనమైనదో తెలుస్తుంది. తన గ్రంథం ద్వారా మనందరను నడిపిస్తున్న దేవునికి మనపై ఎంతప్రేమ! అది వర్ణింప శక్యం కానిది. ఎంత చెప్పినను తక్కువే సుమా!

శిశువు గర్భంలో కదులుతుందని తల్లులకు తెలుస్తుంది కాబట్టి ఆనాడు బైబిలును వ్రాసినవారు కదులుటను గంతులు వేయుట అని వ్రాసుంటారు అని అనుకోవచ్చును. అదియు నిజమే కావచ్చు కాని ఇక్కడే బైబిలు



నందు ఇంకొక అద్భుత మర్మమైన వదం "ఆనందముతో" అని వ్రాయబడింది. ఇప్పుడు ఆలోచించండి కదులుట ఆనందంతోనా, బాధతోనా అని ఆనాటి దినాలలో ఎలా వ్రాసుంటారు! మానవులకప్పటికి ఇప్పుడున్నంత టెక్నాలజీ లేదుగా. దేవునికి మరుగైనది ఏదియు లేదు గాబట్టి "ఆయన వ్రాయించారు". మానవుల ఊహాగ్రంథాలు శిశువుల ఆనందాలను విశదీకరించలేవు. గర్భస్థ శిశువులకు 'ఆనందాలుంటాయని' చెప్పిన దేవునిమాట బైబిలునందెప్పటిది ఆలోచించండి. ఇది మానవ ఊహలకు అందనిది. శిశువులు కదలుట గర్భవతులు గ్రహించగలరు కాని వారు ఆనందిస్తున్నారా, బాధపడుతున్నారా? ఆశ్చర్యపోతున్నారా? చెప్పలేరు. మానవులకు ఇటువంటి పరిశోధనలకు సంబంధించుజ్ఞానం ఇవ్వబడుతుందంటే కారణం దేవుడు తన లేఖనాలను బలపరచుకొనుటకే అని క్రైస్తవులు సుళువుగా గ్రహించాలి. **ఆహా దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము** (రోమా 11:33) అనువాక్యం మనం ఎల్లప్పుడు గుర్తుంచుకొని ఆయనయందు భయభక్తులు కలిగి ఉండాలి.

ప్రియులారా గర్భస్థ శిశువులలో ఆనందాలుంటాయని దేవుడు వ్రాయించిన మాట ఎంతో గొప్పదని గ్రహించుంటారు.



దేవుడే మనలను గర్భంలో రూపిస్తున్నాడు గాన అటువంటి మానవులకతీతమైన సంగతులు ఆయన మాత్రమే చెప్పగలరు. అవి పరిశోధించుటకు దేవుని ఆశీర్వచనాలు పొందుటకు మనం ఇప్పటినుండే పూనుకోవాలి. దేవుడలా వ్రాయించారంటే కారణం.... ***నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి నీకు సహాయము చేయువాడైన యెహోవా...*** (యెష 44:2) బైబిలు ఔనత్యం లోకానికి చాటుటకు భయభక్తులతో బైబిలు చదువుదాం.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601 / 9490266640

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

క్రైస్తవనాదము
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 నవంబర్ 2015

# ఏది మన దేశానికిప్పుడు అవసరం?
# నాగరికతా? సౌవార్తీకరణా?

అత్యంత అద్భుతమైన నామమైన నా ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను.



బిషప్ ఎం.ఎ.పాల్

అమితంగా పెరిగిపోవుచున్న జనాభాకు తగినట్లుగా సౌవార్తీకరణ చేయుటలో సంఘము వైఫల్యత చెందింది.

అధిక జనాభా కలిగిన దేశాలలో మన దేశం ఒకటి. మన దేశ ప్రజల అవసరతలను తీర్చుట అనేటటువంటి ఒక గొప్ప సవాలు మనముందున్నది. సాంకేతిక పరిజ్ఞానములోను, విద్యారంగములోను, వైద్యపరం గాను కూడా మన దేశం ఉన్నత శిఖరాలను చేరుకుంది. ఇతర దేశాల వారు కూడా మన దేశ ప్రజలను వారి దేశ అవసరతలకోసం ఆయా రంగాలలో ఉన్నవారిని వాడుకుంటున్నారు. అయితే ఆత్మీయ ఎదుగుదలలో చూస్తే ఇటువంటి ఉన్నతమైన స్థానాలలోనికి వెళ్ళలేకపోతున్నారు. ఇటువంటి ఉన్నత స్థానాలలో ఉండవలసిన వారు చాలా మంది నైతిక విలువలే లేని భయంకరమైన సమాజంలో దిగజారిపోయిన స్థితిలోనున్నారు. మానవుడు శారీరకంగా, సమాజపరంగా, మానసికంగా, ఆత్మీయంగా పతనమవడానికి లేదా దిగజారిపోవడానికి గల కారణం నైతిక విలువలను మరచి అన్యాయము నాశ్రయించి జీవించడమే. ఎక్కడ చూసిన పాపము ప్రతిచోట ఉనికిని కలిగియున్నది. పాపము మానవత్వంపైన ప్రభుత్వం చేస్తుంది. మనుష్యులు అనేక రంగాలలో అన్యాయస్తులు గాను, అక్రమము చేయువారిగాను మారిపోతున్నారు. మతముగాని, విద్యగాని భూమి మీద నివసిస్తున్న ఏ ఒక్క మనుష్యుని జీవితంపై మార్పు తెచ్చే విషయంలో ఎటువంటి ప్రభావాన్ని చూపడంలో విఫలమైపోయాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ఆత్మీయ జీవితంలో మనముండవలసిన స్థితిలో లేమని ప్రప్రధమంగా మనము గుర్తించ బద్ధులమైయున్నాము. మనుష్యులలో అనేకమంది వారి జీవితాలలో ప్రాముఖ్యతను దేనికివ్వాలో గుర్తించలేక అలక్ష్యం చేస్తున్నారు. ఈ కారణంగా సమాజంలోనే కాదు సంఘములో సహితం నిరాశ చెందిన వారు, ఓడిపోయినవారు, కృంగిపోయిన వారుగా ఉన్నారు.

విద్య మరియు మత సంబంధిత సంస్థలలో కూడా ప్రయోజనం లేని నాయకత్వము కారణంగా ఈనాడు మనదేశం అనేకమైన సమస్యలకు నిలయంగా మారింది. అనేక సమస్యలనెదుర్కొంటుంది. ఉన్నతమైన స్థానాలలో అనర్హమైన వ్యక్తులు ఉండటాన్ని గుర్తించిన యువతరం ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నైతికవిలువలనేవి పూర్తిగా దిగజారిపోయినట్లే. ప్రస్తుత దినాలలో వైఫల్యాలన్నిటికీ మించిన వైఫల్యత ఏమంటే దేవుని సంఘము మతాచారాలకు, మావన ఆజ్ఞలకు ప్రాధాన్యత నివ్వడం.

'ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు' (మత్తయి 15:9)

నిష్ణాతులు, గొప్ప తలాంతులు గలవారు, విద్యావంతులు ఉన్నారు గాని, అందరూ దేవుని చేత అభిషేకించిన వారు కారు.

ఇటువంటి సంకట స్థితిలో నున్న దేశాన్ని దృష్టిలో నుంచుకొని నానాటికీ పెరిగిపోతున్న జనాభా యొక్క అవసరతలను తీర్చవలసిన బాధ్యత సంఘము మీదనే ఉన్నదను విషయాన్ని గుర్తించాలి. విసిగి వేసారి, అలసి సొలసి యున్న మనుష్యుడు తిరిగి ప్రశాంత జీవన విధానంలోనికి నడిపించబడుట అనే గొప్ప ఉజ్జీవం సంఘములో రావాలి. క్రైస్తవులు ఇటువంటి అనుభం లోనికి రావడం ఒక నూతన జీవిత విధానాన్ని సంతరించుకోవడం. ఈ సమృద్ధి యేసుక్రీస్తు నందు వాగ్దానము చేయబడినది. ఇలాంటి ఉజ్జీవము ఒక్క నూతన పరచబడటమేకాదు గాని పెరిగిపోతున్న భయంకరమైన పాపమును గూర్చి ఒప్పింపజేస్తుంది. పాప ప్రక్షాళన చేసి నూతన జీవితాన్ని యిస్తుంది. అంతేకాక ఆరోపించుటకు అవకాశములేని మరియు అత్యంత అవశక్యమైన దేవుని వాక్యమునకు స్పందించేలా చేస్తుంది.

'ప్రత్యక్షత' అనేది దేవునితో గల సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగియుండుట ద్వారా కలుగుతుంది. మానవ పద్దతులకు, మానవ సలహాలకు అతీతమైనది దేవుని సంఘమునకిచ్చిన ప్రత్యక్షత. ఆ దర్శనమును సంఘము కోల్పోయినదనునది మనందరికీ తెలిసినదే. ప్రత్యక్షత లేనిచో ప్రజలు నశిస్తారు. కాబట్టి 'నశించిపోవుచున్న కోట్లాదిమంది ప్రజలను రక్షణలోనికి నడిపంచాలి' అనేటటువంటి ఆది సంఘపు దర్శనమును ఈనాటి సంఘము తిరిగి పొందాలి. కనుక మన దేశము యొక్క తప్పనిసరి అవసరత నాగరికత కాదు, సౌవార్తీకరణ. సౌవార్తీకరణ సంఘము యొక్క ఊపిరి. ఇది యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానముల వలన సంఘమునకు ఇవ్వబడింది. ప్రపంచ శాంతి, సంతోష, సమాధానాలు యేసుక్రీస్తు ద్వారానే తప్ప మరెవరి ద్వారా రానేరావు. ఈ శుభవార్త వలననే మానవులు పాపము, రోగము, దుష్టశక్తుల ప్రభావం నుండి విముక్తులవుతారు. కులము, జాతి, తెగ, మతము మరియు సంస్కృతి అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేయగలిగే శక్తి ఈ శుభవార్తకు ఉన్నది. సంఘములో ఉన్న జనులను దూసుకొని పోయే అనుభవములోనికి ఉజ్జీవమే తీసుకెళు తుంది.

సౌవార్తీకరణ ద్వారా మన తరములోనే ఒక గొప్ప మార్పును చూడగలం. 'సౌవార్తీకరణ' అనేది ఒక కార్యక్రమం కాదు. ఇది పరిశుద్ధాత్ముని కార్యము. ఇది మహిమా యుక్తమైన అద్భుతమైనటువంటి పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్య.

నశించిపోవుచున్న ఈ కోట్లాది మంది ప్రజలను సువార్త ద్వారా స్పందింపచేయుటకు ఇప్పుడున్నటువంటి ఏ మానవ పద్ధతిని గాని, నీవు కాక వేరొక మంచి పురుషుని కొరకు గాని లేక స్త్రీ కొరకు గాని ఎదురు చూచుటలేదెందుకనగా ఆ దేవుడు మానవ పద్ధతులను, మంచి వారని పిలువబడే వ్యక్తులను కాదు అభిషేకించేది. అసంపూర్తిగా ఉండిపోయిన ఈ పనని దేవుని కొరకు సమర్పించుకొని, దేవునికి లోబడి, ఆయన పై ఆధారపడి, నమ్మకంగా పనిచేసే వారి కొరకు ఎదురు చూస్తున్నాడు.

మహిమాయుక్తమైన ఈ పరిచర్యలో నీవెంతవరకూ పాలుపంపులు పొందుతున్నావు? ఈ సత్యవాక్యము నందు వేరుపారి స్థిరపరచబడవలెనని నా ఆశ మరియు ప్రార్థనయైయున్నది.

దేవుడు నిన్ను దీవించును గాక!



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను**
**పటాపంచలుగావించే... దుర్భోధకులకు చెక్ పెట్టే....?!**
**అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# లేనివాటిని ఉన్నట్లుగా పిలుచు దేవుడు

దేవుడు జరుగవలసినవి జరిగినట్లు చెప్పును. ఆయననుకున్నదేదీ జరుగకమానదు. మనం కూడా అలాగే అనుకోవాలని ఆయన ఉద్దేశం. అలాంటి నమ్మకం కలిగి జీవించువారు తప్పక అనుకున్నవన్నీ పొందుతారు. తను అనుకున్నవన్నీ నెరవేర్చుకొనుటకు దేవుడెలా శక్తిగలవాడో ఆయనను నమ్మిన వారును అలాంటివారే అయ్యుండాలన్నదే దేవుని చిత్తం. ఈ విషయమై బైబిలునందు గల వివరణాపూర్వక వాక్యభాగాంశాలను ధ్యానిద్దాం! దేవుడు జరగజోవువాటిని జరిగినట్లు చెప్పునని తెలుసుకోవాలనే దానియేలు గ్రంథం ఈ వాక్యం. వ్రాయబడింది.

**ఆ రాజులకాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను. ★**

పై వాక్యభాగములో చూస్తే అప్పటికి క్రీస్తు రాజ్యము స్థాపింపబడకపోయిననూ దేవుడు "స్థాపించెను" అని క్రీస్తురాజ్యాన్ని స్థాపించినట్లు వ్రాయించారు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుకొను శక్తిమంతుడు కనుక ఆయనకు సాధ్యమే. దేవునికి ఆసాధ్యమైనదేదీ లేదని ఆస్తికుల నమ్మిక. భైబిలునందు దేవుని సంకల్పాలన్నీ అలాగే ఉంటా యని, అవి నెరవేరుతాయని తెలుసుకొనుట లేఖనాలను చదివి నమ్మినవారికి సుళువుగానే అర్ధమౌతుంది. దేవుడు మనలను కూడా అలాగే ఉండమన్నాడని, ఉంటే మనసంకల్పాలను కూడా నెరవేర్చుకొనగలం. అందుకు సహాకుడు దేవుడేనన్నది బైబిలు భరోసా. ఇందుకు లేఖనసాక్ష్యమేదైనా ఉందాని బైబిలును పరిశీలిద్దాం. పరిశీలిస్తే కనబడే కొన్ని వచనాలు ధ్యానించితే మనందరము ఆధ్యాత్మికంగా మేలుపొందే వారమవుతాము. ఆయన అనుగ్రహించు ఉచిత కృపకు పాత్రులమవుతాం! లేఖనాలలో ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాట మనందర్ని విశ్వాసంలో ఎదిగింపచేస్తూ ఫలింపజేస్తుంది. ఆయనిచ్చు ఫలాలను సంపూర్ణముగా పొందుటకు లేఖనాలను నేర్చుకొంటూ సాగిపోదాము.

**ప్రార్ధనలో మేరేమి అడిగినను అవి పొందియున్నామని నమ్ముడి. ★**

ప్రభువుని అడిగినవి పొందినట్లు ప్రార్ధన చేస్తున్నారా? లేక పొందనట్లు ఇంకనూ అడిగినవే అడుగుచూ వాటికోసమే ప్రార్ధించుచున్నారా? ఆలోచించండి. క్రైస్తవులు అడిగేవారిగా ఉండకుండా అడిగినవి పొందియున్నామని నమ్మేటంత విశ్వాసం గలవారైఉండాలి. అలాంటి క్రైస్తవులకు మాత్రమే విజయం లభిస్తుంది. ఎందుకంటే క్రీస్తులోకాన్ని జయించయున్నాను అని పలికినమాట మనందకు ఆదరణ కావాలి. ఆయన జయిస్తే ఆయనను అనుసరించు క్రైస్తవులు కూడా ఈ జీవనయానంలో జయిస్తున్నారని నమ్మాలి. విశ్వాసమంటే అదే సుమా! అప్పుడే ఆ విజయ ఫలాలు పొందగలమన్నది నిర్వివాదాంశం. ఆలోచించండి! తప్పక ప్రార్ధనలో అడిగిన వాటిని పొందినట్లు భావించి, అవి ఇచ్చినందుకు దేవునికి యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతలు చెప్పువారికి అపజయమే ఉండదు. కానీ మనలో అనేకులు అంతటి విశ్వాసాన్ని కనపర్చలేకపోవుచున్నది నిజం. అనేకులు తమ ప్రార్ధలనయందు ఎల్లప్పుడు అనుగ్రహించమని మాత్రమే అడుగుచున్నారు. అందువలన అవి వారు పొందుటకు ఆలస్యం జరుగుతుందని గ్రహించుకోవాలి. దేవుడు ఎవరి ప్రార్ధనైనా వినాలంటే ఆయన చిత్తం చొప్పున జరిగించాలి. ఆయన చిత్తం నెరవేర్చుట కొన్ని సమయాలలో మనకు వీలుపడకపోవచ్చు. అందును బట్టి ఆయన ఆశీర్వాదానికి మనం నోచుకోకపోవచ్చు. ప్రార్ధనలయందు అడిగిన వాటిని పొందాలంటే అవి మనం పొందియున్నామని నమ్మాలి. నమ్మి అవి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. అటువంటప్పుడు ఆయనే మనలను బలపరచి, నడిపించి తన చిత్తాన్ని మనయందు జరిగించుకొన సమర్ధుడు. మనకు ఆలోచన ఇచ్చి తన పనిని నెరవేర్చుకొనువాడు దేవుడే. మనం ఆయనను గూర్చి, ఆయన మనపై పెట్టిన బాధ్యతలను (పనిని) గూర్చి మాత్రమే ఆలోచిస్తే చాలు. మనం అంతటి సమర్ధులమవుతాము. ఎందుకనగా మనం ఆయనను గూర్చి ఆలోచించి ఆయన పని చేస్తే, ఈ లోకంలో ఆయనే మన పని సక్రమంగా జరిగి తగిన ఫలాలు మనం పొందేందుకు సహకరిస్తారు. క్రైస్తవులందరు ఆవిధంగా ఆయన చిత్తాన్ని భూమిపై నెరవేర్చువారిగా ఉండాలని ఆశిద్ధాం. దేవునికి భిన్నంగా ఉండి, ఆయన అప్పగించిన సువార్త చేయక, లేక సువార్త జరిగేందుకు తమ వంతుగా సహకరించక మీరు జీవిస్తే తీర్పులోనికి వస్తారు జాగ్రత్త సుమా! ఇందుకు సాక్షంగా గల వాక్యం.........

**అందరూ తమ స్వంతకార్యములనే చూచుకొనుచున్నారు. యేసుక్రీస్తు కార్యములను చూడరు. ★**

ప్రభువైన యేసుక్రీస్తుకు కూడా కార్యాలు ఉన్నాయని, అవి నెరవేర్చుటకే మనందరమూ క్రైస్తవులుగా పిలువబడు తున్నామని గుర్తుంచుకోవాలి. ఎవరైనా మనలను మీరు క్రైస్తవులా అని ప్రశ్నించినపుడైన ఆయన పేరు మనకు పెట్టబడిందని గుర్తుంచుకోవాలి. ఆ పేరును మన జీవితంలో సార్ధకత చేసుకోవాలంటే ఆయన మనకు అప్పగించిన పని చేయాలి. మన యాత్ర ముగియక ముందే సంపూర్తి చేయాలి. మన వంతుగా మన శరీరమందు వాటిని సంపూర్తి చేయాలన్నది గుర్తెరగాలి.

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# బైబిలు చదివి గ్రహించుటకు సులువైన మార్గం....!

ప్రభువునందు ప్రియులకు, నేడు సంఘాలలో అనేకులు బైబిలు ప్రాశస్త్యాన్ని గ్రహించినవారుగా కనబడుతున్నారు. మునుపటి రోజుల కంటే నేటి దినాల్లో యువత నుండి ముదుసలి వరకును బైబిలును అవగాహన చేసుకొనుటకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆ ఒరవడిలో వారికి అనేక సందేహాలు కలుగుట సహజం. మేము అనేక ప్రాంతాలలో చేసిన సర్వేల వల్ల ఈ విషయం గ్రహించాం. అయితే ఎవరిని అడగాలి. జవాబెలా పొందాలి అన్నది తెలియక మిన్నకుండి పోతున్నవారును అక్కడక్కడ కనబడ్తుంటారు. కొందరికైతే ప్రశ్నించి పరిపూర్ణంగా తెలుసుకోవాలనే ఆసక్తి వున్ననూ అడుగుట నామోషిగా భావిస్తుండొచ్చు. ఒకవేళ అడిగినా తగిన సమాధానం ఇచ్చువారెవరు? ఇవన్నీ ఆలోచించి మీ క్రైస్తవనాడు ఈ శీర్షికను ప్రవేశపెట్టింది. ఆసక్తిగల వారందరు మీకున్న ప్రతి సందేహం వ్రాసి తగు వివరణ పొందండి. బైబిలును మనం ఎంత ఎరుగుటకు ఇష్టపడితే లోకంలో అంత ఉన్నతులముగా తీర్చిదిద్దబడుతామన్నది గ్రహించాలి. వాక్యమే దేవుడని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది. వాక్యమైన దేవుని ఎరుగుటకు మీ ప్రశ్నలు సంధించండి. మీతో పాటు మేమును దేవుని మరెక్కువ ఎరుగుటకు సంపూర్ణంగా బైబిలును పరిశోధిస్తాం ! ఎందరో పండితులను కలిసి మీ సందేహాలను తీర్చు టకు మా వంతు ప్రయత్నం చేస్తూ సహకారమందిస్తాం . ఇదొక గొప్ప అవకాశంగా భావించండి. రండి ! మనందరం ఏకమై బైబిలు ఔన్నత్యాన్ని లోకానికి చాటుదాం. మా పరిచర్యలో అనేక ప్రాంతాల్లో పర్యటించునపుడు ఎందరో ఆసక్తి కలిగి అడిగిన సందేహాలు ఎన్నో వాటికి తగు సమాధానాలు మీరు చదివే ముందు బైబిలుపై అవగాహన కోసం సులువుగా గ్రహించుటకు కొంత వివరణ మీ కోసం... బైబిలుపై సందేహాలు ఎందుకొస్తాయి.? ఎందుకంటే దేవుని దివ్య జ్ఞాన గ్రంథమైన బైబిలు, లోకులు సామాన్యంగా వ్రాసిన నవలల్లా, గ్రంథాల్లా, కావ్యాల్లా, పద్యాల్లా ఉండదు. లోకజ్ఞానంతో వ్రాసినవేవైనా మొదలు నుండి చివరి వరకూ ఒక క్రమ పద్ధతిలా మొదలై ముగుస్తుంటాయి. అందువల్ల ఆయా గ్రంథాలు సులువుగా అర్ధమవుతాయి. బైబిలుదొక ప్రత్యేకశైలి. దేవుడు తన ఉద్దేశ్యాన్ని బైబిలునందు ఎక్కడా ఒకే చోట చెప్పలేదు. ఒక క్రమంలో మొదలుపెట్టి ముగించలేదు. అలా ముగిస్తే బైబిలు సులువుగా అందరికి అర్థమయ్యేది. బైబిలు అలా కాకుండుట వల్లే లోకంలో బైబిలుపై జరిగనన్ని తర్జనభర్జనలు మరే గ్రంథంపై జరగలేదని పండితులు చెప్తుంటారు. ప్రతి గ్రంథానికి లేక పుస్తకానికి ముందుమాట ఉండి గ్రంథ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ సులువుగా ఎలా అర్థం చేసుకోవాలో నేర్పుతుంది. రచయిత ఉద్దేశ్యాన్ని ముందుమాటలో గ్రహించుట వల్ల ఆయా గ్రంథాలు చదువరులందరికి సులభంగా అర్థమవుతుంటాయి. బైబిలును ఎలా చదవాలి? ఎలా గ్రహించాలి? తెలుసుకుందాం! బైబిలు దేవుని జ్ఞానమని క్రైస్తవులమైన మనం సంపూర్ణంగా విశ్వసిస్తాం. కాబట్టి బైబిలును ఎలా చదివి గ్రహించాలో దేవుడే చెప్పాలి. దేవుడు తన ఉద్దేశ్యాన్ని, మనుష్యుల యెడల తనకున్న ప్రేమ, ఆలోచనలు తెలియజేయుటకు బైబిలిచ్చాడని మనం నమ్ముతున్నాం. అందువల్ల దేవుడు తన మనస్సును బైబిలు ద్వారా మనం ఎలా చదివి గ్రహించాలో తెలిపారు.

**కొంత ఇచ్చుట కొంత అచ్చుట యెహోవా వాక్యము మీకు వచ్చును. ★**

పై వాక్యాన్ని బైబిలుకు దేవుని ముందుమాటగా మనం భావించవచ్చు ! పై లేఖనాన్ని బట్టి దేవుడు తన ఉద్దేశ్యం అది దేనికి సంబంధించినదైనా ఒకే చోట చెప్పలేదని గ్రహించాలి. కొంత ఒక చోట మరికొంత ఇంకొకచోట వ్రాయించాడని గ్రహించాలి. విశ్వాసం గూర్చియైనా, ఉపవాసం గూర్చియైనా రక్షణ గూర్చియైనా వ్రాయించిన వాక్యము ఒకచోట ఉండ దు. అనేక చోట్ల బైబిలునందు ఉంటాయి. అవన్నియు ఏరి కూర్చి ఒక క్రమంలో పెట్టి చదివి గ్రహించినవారికే బైబిల్లో గల దేవుని మనస్సు అర్థమవుతుంది. అంతేగాని ఏదో ఒక లైను లేక వచనం పట్టుకుని అదే నిజమనుకొని బోధించు వారెవరైనా ఎదుటివారు సంధించు ప్రశ్నలకు తడబడుట ఖాయం. తగు వివరణ ఇవ్వలేరు.

ఉదాహరణగా ఒక సందేహాన్ని చూద్దాం.

మానవులు ఏమి చేస్తే రక్షింపబడతారు ? దీనికి బైబిలు ఏమి చెప్తుంది.? :

పై సందేహానికి బైబిలు సమాధానం ఏమిటో , ఎన్ని చోట్లుందో చదివి ఒక క్రమంలో పేర్చి అర్థం చేసుకుందాం.

**భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి. ★** (1)

**అంతము వరకు సహించనవాడెవడో వాడే రక్షింపబడును. ★** (2)

**నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును ★** (3)

నీవును, నీ యింటివారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు నీతో చెప్పునని....★ (4)

**ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురని చెప్పి ....★** (5)

**యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని , దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింప బడుదువు ★** (6)

**ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును. ★** (7)

**కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. ★** (8)

ప్రియులారా ! పై లేఖనాలు ఆసాంతం చదివారని తలస్తాను. మనం రక్షింపబడుటను గూర్చిన లేఖనాలు యెషయా గ్రంథ ం నుండి ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక వరకూ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట దేవుడు వ్రాయించినట్లు స్పష్టంగా గ్రహించవచ్చు. పై లేఖనాలు ఒక వరుసక్రమంలో లేవని చూస్తే తెలుస్తుంది. మన రక్షణను గూర్చి దేవుని మనస్సు ఏం చెబుతుందో పై లేఖనాలను బట్టి తెలుసుకోవాలి. అదెలాగో లేఖనాలను వరసక్రమంలో పేర్చి గ్రహించుకుందాం. మొదటగా మనుష్యులు రక్షింపబడాలంటే వానికంటే ఉన్నతుడైన వానికోసం వెదకాలి. వాని చెంతకు చేరాలి. దేవుడే ఉన్నతుడని ఆస్తికుల అభిప్రాయం. అందును బట్టి ముందుగా దేవుడున్నాడని ఆయనే మనల్ని రక్షింపసమర్దుడని ఆయనవైపు చూడమని మొదటివాక్యం చెబుతుంది.

మనం రక్షింపబడాలంటే ముందుగా మనపై దేవుని కృప ఉండాలి. ఆ కృపను దేవుడే మన యెడల ఉచితంగా అనుగ్రహిస్తున్నాడని మరొక లేఖనం సాక్ష్యమిస్తుంది. అందువల్ల కృషిచేతనే రక్షింపబడ్డామన్న లేఖనం రెండవదానిగా చదాలి. మనము మన ఇంటివారును రక్షింపబడాలంటే మాటలు వినాలనిచెప్పే లేఖనం మూడవదానిగా చదవాలి. ఏ మాటలు వినాలని సందేహమొస్తే బైబిలే ఇంకొకచోట ఇలా సమాధానం ఇస్తుంది.

**వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును. ★**

కాబట్టి ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అపుడు నీవును నీయింటి వారును రక్షింపబడుదురనే లేఖనం నాలుగవ దానిగా చదవాలి. విశ్వాసముంచిన వారు యేసుని ప్రభువని నోటితో ఒప్పుకొని దేవుడు ఆయనను అదిసంభూతునిగా మృతులలో నుండి లేపెనని హృదయాలలో విశ్వసించమన్న లేఖనాన్ని ఐదవదానిగా చదవాలి. ఒప్పుకున్నవారు నమ్మినట్లే కాబట్టి బాప్తిస్మం పొంది రక్షింపబడాలని లేఖనం చెప్తుంది. దీన్ని ఆరవదానిగా చదవాలి. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్ధన చేయాలనే లేఖనాన్ని ఏడవదానిగా చదవాలి. అలా ప్రార్ధన చేయువారు అంతమువరకు ప్రభువు కొరకు ఎటువంటి పరిస్థితులనైనా సహించాలి. అపుడే రక్షింపబడతామని చెప్పే లేఖనం చివరగా చదవాలి. అప్పుడే రక్షింపబడుటకు సంబంధించిన వివరణలో గల దేవుని మనస్సు కొంత మనం అర్ధం చేసుకొన్నట్లు .

రక్షణను గూర్చి వరుసక్రమంలో పేర్చి చదివి గ్రహించుకుందాం.

1. దేవుని వైపు చూడాలి. 2. రక్షణ దేవుని ఉచిత కృప మాత్రమే 3. యేసుక్రీస్తుని గూర్చి వినాలి. 4. .యేసునందు విశ్వాసముంచాలి. 5. యేసుని ప్రభువని నోటితో ఒప్పుకోవాలి. 6. బాప్తిస్మం పొందాలి. 7. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్ధనచేయాలి. 8. అంతము వరకు సహించాలి.అపుడే రక్షింప బడతాము.

ప్రియులారా ! రక్షణను గురించి దేవుడు తన జ్ఞానాన్ని లేఖన రూపంలో ముందు వెనుకా కొంతకొంతగా వ్రాయించినట్లు గ్రహించారని నమ్ముతున్నాం. దేవుడు ఒక రక్షణ గురించి మాత్రమే కాదు. అన్నింటిని గురించి అలాగుననే తన గ్రంథంలో వ్రాయించారు. అవి ఏరి కూర్చుకొని ఒక వరుస క్రమంలో పెట్టుకొని చదివి గ్రహించువారే దేవుని ఉద్దేశ్యాలను ఎరిగినవారుగా ఘనపరచ బడతారు. దేవుడు మనకొరకు చేసిన ఉపదేశములను గురించి బైబిలునందు వ్రాయించిన లేఖనం ఒకసారి చదవండి.

**యెహోవా తన నీతిని బట్టి సంతోషము గలవాడై ఉపదేశక్రమమొకటి ఘనపరిచి గొప్ప చేసెను. ★**

పై లేఖనం చదివారుగా. ఆయన నీతిని బట్టి మాత్రమే ఆయన సంతోషిస్తారు. కనుక తన ఉప దేశములకు ఒక క్రమం ఆయనే ఏర్పరచు కొన్నారని గ్రహించాలి. ఆయన గ్రంథాన్ని ఆయనకిష్టమైనట్లు గానే మనం చదివి గ్రహించాలి. మన ఇష్ట ప్రకారం చదువుటకు, బోధించుటకు అది మన జ్ఞానం కాదు. దేవుని జ్ఞానం జాగ్రత్త సుమా !

ఆయన కిష్టులమై ఘనపరచబడదాం. బైబిలును మరింత అవగాహన చేసుకుందాం. బైబిలులో గల దైవ ఉద్దేశ్యాలను గ్రహించుటకు బైబిలునందే వెతుకుతూ తెలుసుకోవాలి. 'ప్రతిదానికి సంపూర్ణ వివరణ బైబిలునందు గలదు'. వెతుకుడి దొరకును అన్న ప్రభువు మాటను బట్టి వెతుకుదాం ! దొరుకుతుంది. మనల్ని గొప్ప చేస్తుంది. ఘన పరుస్తుంది. నిత్యజీవానికి వారసుల్ని చేస్తుంది. మరెందుకాలస్యం రండి ! మీకున్న సందేహాలను తీర్చుకొండి. అనేకులకు మేలుకరంగా ఉండునట్లు మీ సందేహాలను వ్రాయండి.

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

AMRUTHA VARSHINI

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/ పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999

7 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-31 నవంబర్ 2015

# అసహనము

'ఓర్పు' అనేది ఆత్మ ఫలములలో ఒకటి. ప్రతి విశ్వాసి 'ఓర్పు' అనే సుగుణము కలిగియుండాలి. దీర్ఘశాంతము, సహనము ఓర్పునకు పర్యాయపదములు. నీవు పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు 'ఓర్పు' అనే ఆత్మఫలమును పొందుతావు.

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్', రాం నగర్, (హైదరాబాద్)



జీవితములోని శ్రమలు ఎదుర్కొనడానికి ఓర్పు కావాలంటే సిలువలో వ్రేలాడుతున్న యేసయ్యను తలంచుకోవాలి. సిలువలో వ్రేలాడుతూ కూడ పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరుగుబాటు అంతటిని ఓర్చుకొనిన ఆయనను తలంచుకోవాలి.

**'మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకము ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.'** – హెబ్రీ 12:3

క్రీ.పూ. దాదాపు 700 సంవత్సరాల క్రితమే యెషయా ప్రవక్త ఆయన సిలువ మరణమును గూర్చి ప్రవచించాడు.

**'మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరవలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను.'** – యెషయా 53:6-8

ప్రభువును నిందించారు, హింసించారు, అన్యాయపు తీర్పు తీర్చారు, పిడిగుద్దులు గుద్దారు. ముఖము మీద ఉమ్మివేశారు. ఆకాశమునకు భూమికి మధ్యలో మండుటెండలో సిలువలో వ్రేలాడుతున్నాడు. తలపై ముళ్ల కిరీటము, దేహమంతా రక్తసిక్తమైయుంది. కాళ్ళు చేతులలో మేకులు దిగగొట్టారు. సిలువలో చిత్రహింసలు అనుభవిస్తూ కూడ దూషించువారిని బదులు దూషింపలేదు. బాధింపబడినను నోరు తెరువలేదు. యేసు ప్రభువు సిలువలో చూపిన ఆ దీర్ఘశాంతమును నీవు కలిగియుండాలి. శ్రమపడుతూ కూడ తన సమాధానము కోల్పోలేదు. నీ జీవితములో ఇట్టి సహనము కలిగియుండాలి. ఆ ప్రభువునే మాదిరిగా ఉంచుకొని ముందుకు సాగాలి.

**'ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును.'** – ప్రసంగి 10:4

**'మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు.'** – లూకా 21:19

కుటుంబములో సమస్యలు ఎదురయినప్పుడు వాటిని ఎదుర్కొనే శక్తిలేక శ్రమలు సహించే ఓర్పులేక చాలామంది ఆత్మహత్యలు చేసికుంటారు. ఓర్పు లేనందుకే లోకములో ద్రోహకార్యములు జరుగుతున్నాయి. దుర్మార్గుడైన భర్తను ఓర్చుకొనే శక్తి భార్యకుండదు;

గయ్యాళియైన భార్యను ఓర్చుకొనే శక్తి భర్తకు ఉండదు. కలిసియుండలేక విడిపోతారు. కుటుంబములు విచ్ఛిన్నమవకుండ పాడవకుండ ఉండాలంటే ఓర్పు ఎంతో అవసరము. దైవ భయముతో ప్రార్థనతో ఓర్పుతో నేర్పుతో కుటుంబమును ముందుకు నడిపించాలి. అట్టి కుటుంబములు దేవుని దీవెనలు పొందుతాయి. దేవుని దివ్యమైన సమాధానము ఆయన సన్నిధి కుటుంబములో ఉంటుంది.

**'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది** మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.' – యాకోబు 1:2,3.

శ్రమలు, శోధనలు సహించడము ద్వారా ఓర్పు అనే గొప్ప ఆత్మఫలమును పొందుతావు. కావున మీరు శోధనలో పడునప్పుడు అది మీ విశ్వాసమును పరీక్షిస్తుందని గ్రహించి అది మహానందమని యెంచుకోవాలని యాకోబు భక్తుడు సెలవిస్తున్నాడు. మీరు సంపూర్ణులు ఏ విషయములో కొదువలేని వారుగా ఉంటునట్లు ఓర్పు తన క్రియను కొనసాగిస్తుంది. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్) సంఘము ఆరంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందంటే, సంఘము ఇంతగా అభివృద్ధి పొందిందంటే ఏదో పుట్టగొడుగులా అప్పటికి అప్పుడు పుట్టుకొచ్చింది కాదు. దీని వెనుక ఎంతో ఓర్పు సహనము ఉంది. ఎన్నో నిందలు, అవమానములు, వ్యతిరేకత అనుభవించాను. శారీరకముగా, మానసికముగా వేదనపడ్డాను. శ్రమపడినందుకే ఈ రోజు ఇంత గొప్ప ఆత్మలపంటను చూడగలుగుతున్నాము.

కార్యసాధనకు ఓర్పు ఎంతో అవసరము. కోడిగ్రుడ్డు 21 రోజులు ఓర్చుకుంటే పిల్ల అవుతుంది. ఓర్చుకుంటే ఓరుగల్లు పట్టణము నీదవుతుందని అంటారు. శోధనలు శ్రమలు ఎదురైనప్పుడు భయపడి పారిపోవడము సరి కాదు. మీ ప్రాణము అలసట పడకయు విసుకకయు ఉండునట్లు ప్రభువును తలంచుకోవాలి. ప్రభువు ఆనాడు సిలువలో తన ఓర్పును కోల్పోతే ఈనాడు మనకు రక్షణ ఉండేది కాదు. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. కొందరు స్త్రీలకు ఓర్పులేక చిన్న చిన్న గొడవలకే కుటుంబము విడచి పుట్టింటికి వెళ్లిపోతారు. కాని అక్కడ నీకు అవమానమే ఎదురవుతుంది. నీ కుటుంబము ఆశీర్వదింపబడాలంటే నిన్ను నీవు తగ్గించుకొని ఓర్పు కలిగియుండాలి. శ్రమలు సహిస్తు విశ్వాసముతో ప్రార్థించినప్పుడు దేవుడు తప్పక నిన్ను కనికరించి నీ కుటుంబమును ఆశీర్వదిస్తాడు. శ్రమలో నీకు తోడైయుండి ఆ శ్రమలో నుండి విడిపిస్తాడు. అందుకే శ్రమలయందు ఆనందించడము నేర్చుకోవాలి.

**'అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడుదము.'** – రోమా 5:3,4.

కొందరికి ఓర్పులేక తొందరగా కోపగిస్తారు. కాని పరిశుద్ధ గ్రంథములో **'ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను.'** యాకోబు 1:19 అని ఉంది.

కొందరికి ఎప్పుడు చూసినా హడావుడి తొందరపాటే, వివేచింపక మాట్లాడేస్తారు. మనము విశ్వాసులుగా ప్రతి విషయము ఓపికగా వినాలి. నిదానముగా ఆలోచించి మాట్లాడాలి. నిదానమే ప్రధానము అని పెద్దలంటారు. దహదారులపై కూడ 'నిదానమే ప్రధానము' అనే బోర్డులు కన్పిస్తాయి. మనము మనకు ముందున్న ప్రవక్తలను, వారి శ్రమనుభవమును, వారు చూపిన ఓపికను మాదిరిగా పెట్టుకోవాలి.

**'సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దాని కొరకు కనిపెట్టును గదా. ప్రభువు రాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి. సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి; ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. సహించినవారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు.'** – యాకోబు 5:7-11

వ్యవసాయకుడు విత్తనము వేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తాడు. అలాగుననే విశ్వాసి దేవుని కార్యములు నెరవేర్పుకొరకు, ప్రార్థనకు జవాబు పొందడానికి ఓపికతో కనిపెట్టాలి. యోబు అన్ని శ్రమలనుభవించినా తన సహనమును విశ్వాసమును కోల్పోలేదు. ఎప్పుడూ దేవుని దూషించలేదు. దేవుని గూర్చి యుక్తమైన మాటలు మాట్లాడాడు. దేవుడు యోబును రెండంతలుగా ఆశీర్వదించాడు. కోల్పోయిన ప్రతిది రెండంతలుగా పొందాడు.

శ్రమలు సహించడము ద్వారా లభించే ఆశీర్వాదములలో ఒకటి ఓర్పు. ఒక యౌవనస్థుడు పాస్టర్‌గారి దగ్గరకు వెళ్లి ఓర్పు పొందునట్లు నా కొరకు ప్రార్థించమన్నాడట. అయితే ఆ పాస్టర్‌గారు అతనికి శ్రమలు దయచేయుమని ప్రార్థించాడు. నేను ఓర్పు కొరకు ప్రార్థించమంటే మీరు శ్రమలు కలుగాలని ప్రార్థించారెందుకు? అని ఆ యౌవనస్థుడు అడిగాడు. అప్పుడు పాస్టర్‌గారు – శ్రమలు సహించినప్పుడే ఓర్పును పొందుతావు. అని చెప్పాడు.

**'యెహోవాకొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను.'** – కీర్తన 40:1

దీర్ఘకాలముగా ఏదైనా అంశము కొరకు ప్రార్థిస్తున్నావా? ప్రార్థనాఫలము కొరకు ఎదురు చూస్తున్నావా? కొన్ని ప్రార్థనలకు వెంటనే జవాబు రాదు. ఆయనను సహనముతో కనిపెట్టాలి. ధైర్యమును విశ్వాసమును విడిచిపెట్టకు; తప్పకుండ ఒకరోజు నా ప్రార్థనకు జవాబు పొందుతాననే ధృడమైన విశ్వాసం దేవునియందు కలిగుండాలి. నీ ప్రతి ప్రార్థన ఆయన సన్నిధికి చేరుతుంది. ఆలస్యము అలక్ష్యము కాదు.

మలేషియాలో బొంగు (వెదురు) సాగు చేసే రైతులు భూమిని చదును చేసి విత్తనములు చల్లి నీరు కట్టి ఎరువుచేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తుంటారు. మొదటి సంవత్సరము ఏ ఫలము కనబడదు. అలాగే రెండవ సంవత్సరము, మూడవ సంవత్సరము, నాల్గవ సంవత్సరము ఎదురుచూస్తూనే ఉంటారు. శ్రమపడుతుంటారు గాని ఫలితము కనబడదు. ఐదవ సంవత్సరములో ఆ బొంగు కర్రలు 90 అడుగుల ఎత్తుకు పెరిగిపోతాయి. నాలుగు సంవత్సరాలు ఓపికతో కనిపెట్టి వారు పడిన ప్రయాసమునకు తగిన ఫలమును 5వ సంవత్సరంలో చూస్తారు. ఓర్పుతో కనిపెట్టి గొప్ప లాభము పొందుతారు.

**'కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొంది నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.'** – హెబ్రీ10:34,36

**'నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.'** – రోమా 12:12

దేవుని చిత్తము నెరవేర్చాలన్నా, దేవుని వాగ్దానములు పొందాలన్నా ఓర్పు ఎంతో అవసరము. ఓర్పుచేతనే వాగ్దాన ఫలము పొందుతావు. అబ్రహాము 25 సంవత్సరాలు కనిపెట్టిన తరువాత వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును పొందాడు. అనేకులు ఉత్సాహముగా ప్రభువును వెంబడిస్తారు. శ్రమలు రాగానే వెనుకడుగు వేస్తారు. అట్టివారి వలన దేవుడు సంతోషించడు. ప్రభువునందు మీ ప్రయాసము ఏనాడు వ్యర్థము కాదని యెరిగి ఆసక్తితో ఆత్మయందు తీవ్రత కలిగి ప్రభువును సేవించాలి. శ్రమలయందు ఓర్పుగలవారై ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీ శ్రమకు తగిన ఫలము చూస్తాననే నిశ్చయతతో ముందుకు సాగాలి. ఇతరులకు మేలు చేయాలన్నా, కీడు చేసిన వారిని ప్రేమించాలన్నా సహనం చాలా అవసరము. విసుగక మేలు చేస్తే తగిన కాలమందు పంటకోస్తాము.

ప్రతిభారమును సులువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపము విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయైన యేసువైపు చూస్తూ మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తాలని పౌలు భక్తుడంటున్నాడు.

**'ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.'** – హెబ్రీ 12:1,2

యేసుక్రీస్తు విశ్వాసము, నిరీక్షణ, ఓర్పు, ఆదరణ, ప్రేమ, సమాధానములకు కర్త. కావున ఆయనలో నీకు విస్తారమైన నిరీక్షణ ఉంది. నీవు ఇతరుల మారుమనస్సు, రక్షణ కొరకు ప్రార్థించినప్పుడు నీ నిరీక్షణను కోల్పోవద్దు. ప్రార్థనయందు పట్టుదల కలిగి; నిరీక్షణయందు సంతోషించాలి. విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడినప్పుడే ఓర్పు దీర్ఘశాంతము, సంతోషము, ప్రేమ, సమాధానము వంటి ఆత్మఫలములు ఉద్భవిస్తాయి.

**'కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొన వలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.'** – ఎఫెసీ 4:1-3

విశ్వాస జీవితమును కాపాడుకోవాలన్నా, నీ పిలుపును ఏర్పాటును కాపాడుకోవాలన్నా సంఘము కుటుంబము కట్టబడాలన్నా దేవుని కొరకు ఘనమైన కార్యములు చేయాలన్నా ఓర్పు ఎంతో అవసరము. పరిశుద్ధాత్మద్వారా నీలో ఉద్భవించే ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము అనే ఆత్మ ఫలములు కలిగియుండి ఐక్యతను కాపాడుకుంటూ సాత్వికముతోను సంపూర్ణ వినయముతోను నడుచుకోవాలని మిమ్మును బతిమాలుతున్నాను అని పౌలు భక్తుడు అంటున్నాడు. ఎందుకంటే ఓర్పు, ప్రేమ, ఐక్యత లేకుంటే సంఘమైనా, కుటుంబమైనా చీలిపోతుంది. ఒకరిని ఒకరు ప్రేమిస్తూ సహిస్తూ ముందుకు సాగాలి. దేవుడప్పగించిన బాధ్యతలు నమ్మకముగా నిర్వహించాలి. ఎదురుశక్తులు, పోరాటములు, నిందలు, అవమానములు తప్పక ఉంటాయి గాని ఓర్పుతో సహిస్తూ యేసువైపు చూస్తూ ముందుకు సాగినప్పుడు దేవుడు అన్నిటిలో నీకు అత్యధికమైన విజయం అనుగ్రహిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయా!!

మెదక్ జిల్లా సదాశివపేట లో అతి పెద్ద ఫ్యామిలీ వస్త్ర ప్రపంచం!

సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్

ఫ్యామిలీ షాపి

డిస్కౌంట్ ధరలతో ...!

పిల్లలు నుంచి పెద్దలు వరకు అందరికి

అవసరమయ్యే అన్ని రకముల వస్త్రాలు

లభించే ఒకే చోటు!

బస్టాండ్ వెనుక, సదాశివపేట, మెదక్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.



# ఇంటియొద్ద స్టార్ పెడితే తప్పా?!

క్రైస్తవుల ఇండ్లయొద్ద ప్రతియేటా డిసెంబర్ నెలలో 'స్టార్'లను పెడుతుంటారు. కొన్ని డినామినేషన్లవారు పెట్టరు. దీనిపై క్రైస్తవుల్లో అనేక తర్జనభర్జనలున్నాయి. ఒకరు పెట్టొచ్చంటారు. మరొకరు కూడదంటారు. దీనిపై 'క్రైస్తవనాడు' ఓ వివరణ ఇవ్వాలని ఎందరో కోరారు. ఈ వివరణను గూర్చి అందరూ ఆలోచించాలని కోరుతున్నాం. ఇక వివరణలోకెళ్దామా మరి!

'స్టార్' పెట్టొచ్చు లేక పెట్టకూడదన్న వారు వీటిని గురించి ఆలోచించాలి :

'స్టార్' ఇంటియొద్ద అలంకరించుటవల్ల.. ఆ ఇంట్లోనున్న వారు క్రైస్తవులని ఇతరులకు తెలుస్తుందనుటలో సందేహమక్కర్లేదు.

క్రైస్తవులని ఇతరులకు తెలిపితే సరిపోతుందా? చాలదు కదా! అందుకు తగ్గ జీవన విధానం ఇతరులకు స్పష్టంగా కనబర్చగలగాలి.

క్రియల ద్వారా క్రైస్తవ జీవన విధానాలు జనాల్లో చర్చించబడాలి.

మనం క్రీస్తువారమని, అందువల్లే మన జీవన విధానాలు ప్రత్యేకంగా ఉంటాయన్న సాక్ష్యాలు మనకోసం ఇతరులివ్వగలగాలి. అపుడే 'స్టార్' పెట్టుకొంటే దానికో అర్థముంటుంది. లేకుంటే వేషధారులే గాని క్రైస్తవులు కాలేరు.

మనలో కొందరు 'స్టార్' పెట్టుట అనవసరమని, క్రియలు చాలని వాదనలు చేస్తుంటారు.

అలాంటి వారిలో కొందరికి ఆయా ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా వారుంటున్నా... గుర్తింపే ఉండదు. సాటి క్రైస్తవులకే సాయం చేసేందుకు 'చేతులు' రావు. తమకోసం చేసిన వారికీ తగినంత ఇచ్చేందుకు మనసొప్పదు. మాటలు మాత్రం గొప్పగా చెబుతుంటారు. అట్టివారు 'స్టార్' పెట్టొచ్చా పెట్టకూడదా అన్న వాదన చేయుటకే అనర్హులు. ఇక క్రైస్తవులుగా ఎలా గుర్తించబడతారు? మన క్రియలు చాలు ఆ ప్రాంతంలో మనల్ని క్రైస్తవులుగా గుర్తించుటకు అన్న పెద్ద మాటలు అట్టివారు పలుకుట చూస్తే జుగుప్స కలుగుతుంటుంది. క్రైస్తవులంటే లోకానికి పరిచారకులు. తమకున్నదాంట్లోనే అందరికీ సహాయపడేవారు. కుటుంబాలతో పిల్లలు, వారి పిల్లలతో ఉంటూ సమాజాన్ని ఉత్తేజ పరచేవారు. అలా ఉండుట దైవాశీర్వాదకులకే లభిస్తుంది. అందు తన మన బేధం దేవునికి లేదు. పిల్లలు, వారి పిల్లలు చెట్టుకొకరు, పుట్టకొకరుగా విడిపోయి తాము ఒంటరిగా ఉంటూ నిర్వీర్య జీవితం గడిపేవారి జీవితాలెంతో దుర్భరాలు. దేవుని కుటుంబాలు అలా ఉండవు, ఉండరాదు. ఇది బైబిలు పండితుల మాట. దేవుని మనస్సెరిగిన వారి సాక్ష్యం. ఇప్పుడాలోచించండి. ఎవరికుటుంబాలెలా ఉన్నాయో! సరైన గుర్తింపులేని కుటుంబాలుగా ఉంటూ దేవుని వారమని చెప్పుకొనుట మోసకరం, దౌర్భాగ్యం. అది భ్రమలో బ్రతుకుట. అట్టివారు భ్రమపరచు ఆత్మకు దాసులు. అలా ఉన్నవారు ఇకపైనైనా దైవాత్మకు దాసులై విలసిల్లాలి. అందుకు తమకున్న సమయాన్ని, ధనాన్ని దేవుని మాటల ప్రకారం లోకక్షేమం కొరకు ఉపయోగించాలి. తద్వారా దేవుని సేవలో మమేకులవాలి.

పనికిమాలిన ఆచార వ్యవహారాలు పాటిస్తూ, తర్జనభర్జనలు చేస్తూ, క్రైస్తవులని మనల్ని సుళువుగా లోకానికి తెలియపరచే 'స్టార్' పెట్టుటను గూర్చిన వాదోపవాదాలు మానాలి. లోకానికి క్రైస్తవుల సంఖ్య తెలుపుటకైనా 'స్టార్' ఉపయోగపడుతుందన్నది గమనార్హం. అంతెందుకు మన ప్రాంతంలోనే 'స్టార్'ను బట్టి సాటి క్రైస్తవులను కొత్తగా పరిచయం చేసుకున్న క్రైస్తవులెందరో ఉంటారు. అందు మనమూ ఉండొచ్చు ఏమంటారు? ఆ విధంగానైన మన పరిచయాలు జరుగుతాయి, పెరుగుతాయి. తద్వారా వాక్య చర్చలు జరుగుతాయి. ఆశీర్వాదాలను కుమ్మరిస్తాయి. అందరూ కూడి పరిచర్యలు విస్తరించేందుకు అవకాశాలు పెరుగుతాయి.

అనేకులు క్రిస్మస్ అంటూ క్రొవ్వొత్తులు వెలిగించుటకు ఇష్టపడుతున్నారేగాని, తామే ఓ క్రొవ్వొత్తిలా లోకం కోసం వెలిగి కరిగిపోవాలన్నది ఎరుగుకపోవుట కడుశోచనీయం. అది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. అలాగే ఓ నెల 'స్టార్' అలంకరించు కొనుట కంటే సంవత్సరం పొడుగునా కనీసం మనమున్న ప్రాంతానికైనా మనమే ఓ నక్షత్రంలా ప్రకాశించి కొందరి జీవితాల్లోనైనా వెలుగు నింపాలి. తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడును మన రక్షకుడైన యేసుక్రీస్తు మన నుంచి కోరేదదే సుమా! అవునో కాదో మీరాలోచించాలని కోరుతూ... మరింత సంపూర్ణంగా వివరణ కావాలంటే దీనిపై మీ ప్రశ్నలు సంధించండి. లేఖనాల సారాంశమే ఈ వివరణ 'దేవునికి స్తోత్రము'.

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

## కాఫీ మరకలు పోవాలంటే...

❑ మన దుస్తుల మీద కాఫీ మరకలు పడితే..... వెంటనే నీటిధార కిందిపెట్టి కాఫీ వదిలేవరకు శుభ్రం చేసి ఆరవేయాలి. ఆ తర్వాత మామూలుగా ఉతక వచ్చు.

❑ ఒక్కోసారి బయట తీసుకొనే కాఫీ దుస్తులమీద పడినట్లయితే..... ముందుగా తడి క్లాత్‌తో కాని, పేపర్ టవల్‌ను తడిచేసి కాని తుడవాలి. ఒకసారి తుడిచి వదిలేయకుండా ఆ క్లాత్ పిండేసి మళ్లీ నీటితో తడుపుతూ కాఫీ తాలూకు అవశేషాలు పూర్తిగా పోయే వరకు తుడవాలి.

## లోకుల / విశ్వాసుల మాట....
## అవునా? కాదా?

మా కాపరి ఆదివారం, వీలుంటే శుక్రవారం తప్ప మరెప్పుడూ మాకు కనబడరు. దానిక్కారణం మాకు తెలీదు. అడిగితే ఎవరో పెద్దపెద్ద మిషనరీల యొద్దకు వెళ్తున్నానంటారు. సంఘంలో ఒక్కొక్కర్ని ఒక్కోలా పలకరిస్తుంటారు. బీదలను అసలు పట్టించుకోరు. ప్రసంగాల్లో ధనవంతుల్ని, వారి కుటుంబీకులను కలుపుతూ వారిని పొగడుతూ బోధిస్తుంటారు. బీదల ఊసే ఉండదు. బీదలకు ప్రార్థనావసరతలుంటే కాపరి దగ్గరకెళ్లాలి. అదే అవసరం ధనవంతులైన సంఘస్థులకుంటే మా కాపరే వారింటికి వెళ్తారు. వారిని పొగడుతూ ప్రార్థిస్తారు. ఇట్టి పక్షపాతం ఎవరికీ తగదు! ఏమంటారు?

## విదేశీ సొమ్ముల్తో
# వెర్రిబోధలు!

◆ విదేశీ వెర్రోళ్లు ఏం చెబితే అదే రైటు!
◆ అందుక్కారణం..? కేవలం వారిచ్చేడబ్బు!
◆ వాళ్లే డబ్బివ్వకపోతే?
◆ ఇక్కడ వీళ్ల ఖేల్ ఖతం... దుకాణం బంద్!

సంచలనం! ఆర్టికల్ !

చదవండి! అనేకులతో పంచుకోండి!! మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం. - ఎడిటర్

❑ ఓ విదేశీ వెర్రోడికి సంఘారాధనలో వాయిద్యాలుండొచ్చనిపిస్తుంది. వాడిచ్చిన సొమ్ము ఇక్కడ అనేకులచే ఆ పని చేయిస్తోంది.

❑ ఇంకొకడికి వాయిద్యాలుండరాదనిపిస్తుంది. వాడిచ్చిన సొమ్ము ఇక్కడ అనేకులచే ఆ పని చేయిస్తోంది.

❑ అనాథలను పోషించాలని, పిల్లలను చదివించాలని, విధవరాండ్రను ఆధరించాలని బైబిలు చెబుతుందని నమ్మి ఇక్కడి వాళ్లకి సహకారమందించాలని పిస్తుందొకడికి. దాన్ని ఆసరాగా చేసుకుని వాడిదగ్గర దొరికినకాడికి దొరికినంత దోచుకుని ఆస్తులు పోగేసుకుంటారనేకులు ఇక్కడ. తద్వారా వారి కుటుంబం యావత్తూ విలాసవంతమైన భవనాలు, కార్లలో తిరుగుతుంటారు. అనాథలకివ్వబడిన సొమ్ముకి కన్నం వేస్తున్నామన్న కనీస ఇంగితం కూడా వీరికుండదు. పనికిమాలిన దర్పం మాత్రం ఒలక బోస్తుంటారిక్కడ.

❑ మరొకడికి తర్జుమాల్లో పేరు మార్పు తప్పనిపిస్తుంది. ఇక్కడ అనేకులచే ఆ పని చేయిస్తుంది. అందువల్ల 'యేసుక్రీస్తు' అన్న పేరేతప్పు.. 'యెషువా మెస్సియా' అనే ఉండాలన్న వాదన చేస్తారు. సంఘాల్లో గలిబిలి సృష్టిస్తారు.

❑ ఇంకొకడికి ఆరాధన యూదుల ఆచారం ప్రకారం శనివారమనిపిస్తుంది. దాన్ని ఆచరించేస్తారు ఇక్కడ అనేకులు.

❑ ఒకడు పరిశుద్ధాత్మ వస్తే ఊగాలంటాడు. మరొకడు పడిపోవాలంటాడు. ఇక్కడనేకులు వీటిని ఆచరిస్తుంటారు.

❑ ఒకడు బంగారం ధరించరాదంటాడు. మరొకడు పర్వాలేదు ధరించొచ్చంటాడు. ఇక్కడెందరో దాన్ని పాటిస్తారు.

❑ ఒకడు ప్రార్థనే ముఖ్యమంటాడు. మరొకడు వాక్యమేనంటాడు. దీన్ని గుడ్డిగా అమలు పరుస్తుంటారు చాలామంది.

❑ స్త్రీలు మౌనం అంటాడొకడు. దాన్నీ ఎదురు ప్రశ్నించక ఆచరణలో చూపెడుతుంటారు. ఇక్కడి వారు.

ఇలా చెప్పుకుంటూ పోతుంటే ఇంకా కొన్ని కన్పడొచ్చు. ఇవన్నీ విదేశీ పిచ్చోళ్లు, వెర్రోళ్ల బుర్రల్లోంచి ఇక్కడికి వచ్చినవే. వారు చెప్పినవే. ఇక్కడ వారి 'సొమ్ములతో' సేవలు వెలగబెట్టేవారికి అవి శిరోధార్యం. వారిని ఇక్కడి వారు ఎదురు ప్రశ్నించలేరు. ప్రశ్నిస్తే వారు డబ్బులివ్వరు. వారు బబ్బివ్వకపోతే ఇక్కడ అట్టి సేవకుల జీవితాలు ధుర్భరమే అంటారు అలాంటి సేవలను పరిశీలించిన విశ్వాసులు.

అలాంటి వారెందరున్నారో.. వారి సేవలెలా ఉన్నాయో.. ఎలా ఉంటాయో అన్న సంగతి తెలియని వారూ ఉండొచ్చు. అట్టి వారికి తెలిపేందుకు ఆయా వెర్రిబోధకులు, వారి సేవా పరిచర్య వివరాలు ఇవ్వనున్నాం. బైబిలేం చెప్పిందో అందుకు విరుద్ధంగా వారెలా చేస్తున్నారో వివరిస్తాం. పాఠకులైన మీరందరూ పరీక్షించండి. అట్టి భ్రష్ట బోధకుల భరతం పట్టండి. శక్యమైతే వారిని మంచి మార్గానికి నడిపించండి. ఈ ప్రయత్నంలో మీరంతా పాలివారవాలని కోరుతున్నాం. పైన మీరు చదిన వెర్రి, భ్రష్ట బోధకుల సంగతిని మీబోటి పాఠకులే మాకు చేరవేస్తుంటారు. వారికి మా వందనాలు. మీరు చెప్పిన వాటిని మీ ఫొటోతోబాటే ప్రచురిస్తాం.. మీరనుమతిస్తే! ఏమంటారు? పాఠకులైన మీ స్పందనే మాకోబలం. దేవుని చిత్తాన్ని నెరవేర్చుటలో సహకారం.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.